క్లుప్తంగా

ఎన్నికల విధులపై శిక్షణ



మాట్లాడుతున్న ఎన్నికల రిటర్నింగ్ అధికారి సూర్యకళ

గజపతినగరం రూరల్: ఎన్నికల విధులపై సెక్టార్ అధికారులు, బూత్ లెవెల్ అధికారులకు (బీఎల్ఓలు) మండల కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో బుధవారం శిక్షణ ఇచ్చారు. ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎం.వి.సూర్యకళ మాట్లాడుతూ సెక్టార్ అధికారులు, బీఎల్ఓలు, ఇతర ఎన్నికల అధికారులు అంతా సమన్వయంతో పని చేస్తేనే ఎన్నికల నిర్వహణ విజయవంతమవుతుందన్నారు. ఎన్నికల విధుల్లో ఏమైనా సందేహాలు ఉంటే ఎలక్షన్ సెల్‌ను సంప్రదించి నివృత్తి చేసుకోవాలని సూచించారు. విధుల్లో నిర్లక్ష్యం వహించే వారిపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. తహసీల్దార్ రమేష్, ఎస్ఐ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆధునిక పద్ధతులు పాటించాలి



రైతులకు స్ప్రేయర్లు పంపిణీ చేస్తున్న శాస్త్రవేత్తలు, ఉద్యానవన శాఖ అధికారులు

చీపురుపల్లి: జీడి,మామిడి సాగులో రైతులు ఆధునిక పద్ధతులు పాటించాలని బాపట్లకు చెందిన డాక్టర్ వైఎస్సార్ ఉద్యాన విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలు రైతులకు సూచించారు. పెదనడిపల్లి గ్రామంలో జీడి, మామిడి సాగు చేస్తున్న షెడ్యూల్ కులాల రైతులకు జీడి, మామిడి సాగులో యాజమాన్య పద్ధతులపై బుధవారం శిక్షణ ఇచ్చారు. శాస్త్రవేత్తలు డాక్టర్ కె.ఉమామహేశ్వరరావు, డాక్టర్ జి.స్రవంతి మాట్లాడుతూ వైఎస్సార్ ఉద్యాన విశ్వవిద్యాలయం పెదనడిపల్లిని ఆదర్శగ్రామంగా ఎంపిక చేసిందని చెప్పారు. అందులో భాగంగానే ఇక్కడ జీడి, మామిడి తోటలు సాగు చేస్తున్న షెడ్యూల్ కులాల రైతులకు అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. అనంతరం పుత్తూరు-కర్ణాటక జీడి, మామిడి పరిశోధన సంస్థ సహకారంతో పది మంది రైతులకు బ్యాటరీ స్ప్రేయర్లు, ప్రూనింగ్ రంపాలు ఉచితంగా అందజేశారు. జిల్లా ఉద్యానవన సహాయ సంచాలకులు కె.శైలజ, హెచ్ఓ సీహెచ్.చంద్రశేఖర్, వీహెచ్ఏ ఎం.యామిని దివ్య, పెదనడిపల్లి, చినసడిపల్లి సర్పంచ్‌లు పోలరాజు, సత్యవతి, పీఏసీఎస్ అధ్యక్షుడు శ్రీనివాసరావు, ఎంపీటీసీ ఆదినారాయణ పాల్గొన్నారు.

నేడు ప్రభుత్వ భవనాల ప్రారంభం

జామి: మండలంలోని పలుగ్రామాల్లో ప్రభుత్వ భవనాలను ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య గురువారం ప్రారంభించనున్నారని ఎమ్మెల్యే కార్యాలయం బుధవారం ఓ ప్రకటన విడుదల చేసింది. కుమరాం, ఎం.కె. వలస గ్రామాల్లో సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాల భవనాలను, అన్నంరాజుపేటలో హెల్త్ వెల్‌నెస్ సెంటర్, లొట్లపల్లిలో సచివాలయం, విజినిగిరిలో రైతు భరోసాకేంద్రం, హెల్త్ వెల్‌నెస్‌సెంటర్, వెన్నె గ్రామంలో సచివాలయం,రైతు భరోసాకేంద్రాల భవనాలను ప్రారంభించనున్నట్లు పేర్కొన్నారు.

నియోజకవర్గస్థాయి షటిల్ టోర్నమెంట్ రేపు

చీపురుపల్లి: విజయనగరం ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ పుట్టిన రోజును పురస్కరించుకుని ఈనెల 8న నియోజకవర్గస్థాయి షటిల్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ నిర్వహించ నున్నట్లు వ్యాయామ ఉపాధ్యాయుడు పి.సి.స్వరూప్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. బెల్లాన సింహాచలం వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పట్టణంలోని ఇండోర్ షటిల్ కోర్టులో డబుల్స్ విభాగంలో ఈ టోర్నమెంట్ నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.విజేతకు రూ.5 వేలు, ద్వితీయ స్థానంలో నిలిచిన వారికి రూ.3 వేలు, తృతీయ స్థానంలో నిలిచిన వారికి రూ.2 వేల నగదు బహుమతి అందజేయనున్నట్లు తెలిపారు. క్రీడాకారులు ఈనెల 7న సాయంత్రం 5గంటలలోగా 9885830520 నంబర్‌ను సంప్రదించి పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు.

పాఠశాలలో రూ.5లక్షలతో వంటగది నిర్మాణం



వంటగదిని ప్రారంభిస్తున్న ప్రజాప్రతినిధులు

గజపతినగరం: మరుపల్లి మోడల్ స్కూల్‌లో మండల పరిషత్ నిధులు రూ.5 లక్షలతో నిర్మించిన మధ్యాహ్న భోజనాల వంటగదిని ఎంపీపీ బెల్లా జ్ఞానదీపిక, జెడ్పీటీసీ గార తవుడు బుధవారం ప్రారంభించారు. స్థానిక సర్పంచ్ లెంక రామలక్ష్మి, ప్రిన్సిపాల్ గెద్ద ఈశ్వరరావు, పాఠశాల పేరెంట్స్ కమిటీ చైర్మన్ పరమేశ్వరరావు, నాయకులు రెడ్డి పద్మావతి, తదితరులు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతుల ప్రధానం

వేపాడ: మండలంలో ఎం.శింగవరంలో వీరసత్యం తీర్థం సందర్భంగా బుధవారం ఎడ్ల పరుగు ప్రదర్శన నిర్వహించారు. విజేతలకు ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు, డీసీసీబీ చైర్మన్ చినరామునాయుడు నగదు బహుమతులు అందజేశారు. సర్పంచ్ కర్రియశోద, గుల్ల రామచంద్రుడు, అయ్యన్న పాల్గొన్నారు.

ప్రజారోగ్య పరిరక్షణే ధ్యేయం

- గ్రామాల్లో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలు
- 1,330 మందికి సేవలందించిన వైద్యులు
- అవసరమైన వారికి ఉచితంగా మందుల కిట్ల పంపిణీ



చీపురుపల్లి: పర్లలో మహిళకు మందుల కిట్ అందజేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు శ్రీనివాసనాయుడు, తదితరులు

బొండపల్లి: ప్రజారోగ్య పరిరక్షణే ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని ఎంపీపీ చల్లా చలంనాయుడు అన్నారు. మండలంలోని అంబటి వలస గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష రెండో విడతలో భాగంగా బుధవారం నిర్వహించిన వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. శిబిరంలో 305 మందికి వైద్యులు వివిధ పరీక్షలు చేశారు. అవసరమై న వారికి ఉచితంగా మందుల కిట్లు అందజేశారు. ఈసందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష, ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాల ద్వారా ప్రజలకు గ్రామాల్లోనే మెరుగైన వైద్యసేవలు అందు తున్నాయని చెప్పారు. జెడ్పీటీసీ రాపాక సూర్య ప్రకాశరావు, ఎంపీడీఓ ఎస్.హరిహరరావు, ఈఓపీఆర్డీ సుగుణాకరరావు, ఎంపీటీసీ సభ్యులు తాళ్లపూడి అప్పలనాయుడు, గ్రామ సర్పంచ్ ఎస్.కనవయ్య, వైఎస్సార్‌సీపీ నాయకులు రౌతు చిన్న, తాళ్లపూడి అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

ప్రజారోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ

చీపురుపల్లి: ప్రజారోగ్యంపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోందని వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి వలిరెడ్డి శ్రీనివాసనాయుడు అన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష రెండో విడతలో భాగంగా పర్ల గ్రామంలో బుధవారం నిర్వ హించిన వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. శిబిరంలో కోనూరు పీహెచ్‌సీ వైద్యులు, వైద్య సిబ్బంది 356 మందికి సేవలందించారు. అవసరమైన వారికి మెడికల్ కిట్లు అందజేశారు. కార్యక్రమం లో వైఎస్సార్‌సీపీ నాయకులు ఎల్.ప్రభాత్ తదితరులు పాల్గొన్నారు.



బొండపల్లి: అంబటివలసలో వైద్యశిబిరాన్ని పరిశీలిస్తున్న ఎంపీపీ చలంనాయుడు, జెడ్పీటీసీ సూర్యప్రకాశరావు

జాకేరులో...

వేపాడ: మండలంలోని జాకేరు గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరం బుధవారం నిర్వహించారు. శిబిరంలో 433 మందికి వేపాడ పీహెచ్‌సీ వైద్యాధికారి ధరణి,,గైనాకాలజిస్ట్ ఎస్.ఆచారి, నేత్ర వైద్యనిపుణులు ఈశ్వరరావు వైద్యసేవలందించారు. పదిమందిని మెరుగైన వైద్యం, శస్త్రచికిత్సల నిమిత్తం ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ కార్పొరేట్ ఆస్పత్రులకు రిఫర్ చేశామని సీహెచ్‌ఓ ఆంజనేయులు తెలిపారు. సర్పంచ్ బుద్ధాచిన్నమ్ములు, గ్రామ పెద్ద అప్పలనాయుడు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



వేపాడ: జాకేరులో వైద్యసేవలందిస్తున్న డాక్టర్ ధరణి



జామి: వెన్నె గ్రామంలో రోగులకు మందుల కిట్లు పంపిణీ చేస్తున్న వైద్యాధికారి సామ్రాజ్యలక్ష్మి, నాయకులు

వెన్నెలో...

జామి: మండలంలో వెన్నె గ్రామంలో జామి పీహెచ్‌సీ వైద్యాధికారి సామ్రాజ్యలక్ష్మి ఆధ్వర్యంలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరం బుధవారం నిర్వహించారు. ఈశిబిరంలో 236 మందికి వైద్యాధికారి సామ్రాజ్యలక్ష్మితో పాటు వైద్యులు బి.మౌనిక, బి.ప్రవీణ్‌కుమార్ సేవలందించారు. నలుగురిని మెరుగైన వైద్యం నిమిత్తం ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ ఆస్పత్రికి పంపించామని వైద్యాధికారి సామ్రాజ్యలక్ష్మి తెలిపారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ డైరెక్టర్ చలుమూరి సత్యారావు, జన్నివలస సర్పంచ్ శీరెడ్డి చందునాయుడు, ఎంపీడీఓ తిరుమలరావు, హెల్త్ ఎడ్యూకేటర్ ఎస్.అనిల్‌ప్రేమ్‌కుమార్, ఎంపీటీసీ ఆర్.సత్యం, సీహెచ్‌ఓ ఫ్లోరెన్స్ పాల్గొన్నారు.

పుణ్యగిరిలో మెట్ల మార్గం ప్రారంభం



మెట్ల మార్గాన్ని ప్రారంభిస్తున్న పుణ్యగిరి ఆలయ ట్రస్టు చైర్మన్ రామకృష్ణ, తదితరులు

శృంగవరపుకోట: భక్తుల సౌకర్యం కోసం పుణ్యగిరి కొండపై ఉమాకోటిలింగేశ్వర ఆలయానికి కొత్తగా నిర్మించిన మెట్ల మార్గాన్ని ట్రస్టుబోర్డు చైర్మన్ పాలమరశెట్టి రామకృష్ణ పూజలు చేసి బుధవారం ప్రారంభించారు. పుణ్యగిరికి వచ్చే భక్తుల రాకపోకలకు ఒక్కటే మార్గం కావడం వల్ల ఏటా కార్తీకమాసంలో, శివరాత్రి జాతర సమయాల్లో ఇబ్బందులు పడేవారు. శివరాత్రి మరుసటి రోజున మెట్ల మార్గంలో భక్తులు గంటల కొద్దీ ఎండలో నిరీక్షించాల్సి వచ్చేది. దీంతో కొండపైకి వెళ్లి వచ్చేందుకు మరో మార్గం ఏర్పాటు చేస్తే ఇబ్బందులు తీరుతాయన్నది దశాబ్దాల నుంచి వినిపిస్తున్న డిమాండ్. ట్రస్టుబోర్డు చైర్మన్ రామకృష్ణ చొరవ తీసుకుని నిధులు సమకూర్చిగుర్రాల గుమ్మి నుంచి మరో మెట్ల మార్గాన్ని సిద్ధం చేశారు. కార్యక్రమంలో బోర్డు సభ్యులు జి.సత్యసాయి, నాగరాజు, శేఖర్, మల్లా రామకృష్ణ, వి.భాస్కర్‌శర్మ తదితరులు పాల్గొన్నారు.

మహిళలతోనే సమాజాభివృద్ధి



చీపురుపల్లి: ఎంపీడీఓ శ్వేతను సన్మానిస్తున్న ఎంపీపీ వెంకటనరసమ్మ, జెడ్పీటీసీ శిరీష, తదితరులు



చీపురుపల్లిరూరల్: గరివిడి మండలం కోడూరులో మహిళా వలంటీర్లను సన్మానిస్తున్న వివిధ సంఘాల ప్రతినిధులు

చీపురుపల్లి: సమాజ అభివృద్ధి, అభ్యున్నతి మహిళలతోనే సాధ్యమని ఎంపీపీ ఇప్పిలి వెంకటనరసమ్మ అన్నారు. పట్టణంలోని ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని బుధవారం నిర్వహించారు. ఈసందర్భంగా ఎంపీపీ వెంకటనరసమ్మ, జెడ్పీటీసీ వలిరెడ్డి శిరీష, చీపురుపల్లి మేజర్ పంచాయతీ సర్పంచ్ మంగళగిరి సుధారాణితో పాటు ఎంపీడీఓ శ్వేత, ఐసీడీఎస్ పీఓ కె.వి.ఎస్.రాజేశ్వరిని ఘనంగా సత్కరించారు. ఐసీడీఎస్ సూపర్ వైజర్లు పాల్గొన్నారు.

గరివిడిలో...

చీపురుపల్లిరూరల్: గరివిడి మండలంలోని కోడూరు గ్రామంలో జనవిజ్ఞాన వేదిక, యూటీఎఫ్ ఆధ్వర్యంలో, గరివిడి పట్టణంలో వాసవీ వనిత క్లబ్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం మంగళవారం రాత్రి నిర్వహించారు. మహిళలు ఆట, పాటలతో సందడి చేశారు. కోడూరులో మహి ళా వలంటీర్లను సన్మానించారు. సమత కన్వీనర్ ఎం.సుశీల, జనవిజ్ఞానవేదిక ప్రతినిధులు వి.మోహనరావు,గొర్లె రమణ, సత్యారావు, యూటీఎఫ్ ప్రతినిధులు జి.పద్మావతి, ఏ.సత్యశ్రీనివాస్, నాయకులు గేదెల ఆదినారాయణ, గేదెల శంకరరావు, వాకాడ లావణ్యలత, వజ్రపు సంతోషి, సీమకుర్తి అనిత పాల్గొన్నారు.

క్రీడల్లో రాణిస్తే ఉన్నత భవిష్యత్



చీపురుపల్లిరూరల్(గరివిడి): యువతకు క్రికెట్ కిట్లు అందజేస్తున్న సందీప్‌బాబు



దత్తిరాజేరు: క్రికెట్ కిట్లు పంపిణీ చేస్తున్న సాయి గురునాయుడు

చీపురుపల్లిరూరల్(గరివిడి): చదువుతో పాటు క్రీడల్లో రాణించేవారికి ఉన్నత భవిష్యత్ ఉంటుందని మంత్రి బొత్స సత్యనారాయణ తనయుడు, ధీర ఫౌండేషన్ వ్యవస్థాప కుడు సందీప్‌బాబు అన్నారు. గుర్ల మండలంలోని పలు గ్రామాల యువతకు గరివిడి వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో బుధవారం 70 క్రికెట్ కిట్లు అందజేశారు. జెడ్పీటీసీ శీర అప్పలనాయుడు, వైస్ ఎంపీపీ తోట తిరుపతిరావు, వైఎస్సార్‌సీపీ నాయకులు కె.వి.సూర్యనారాయణరాజు, పొట్నూరి సన్యాసినాయుడు, బెల్లాన బంగారునాయుడు, కెంగువ మధుసూదనరావు పాల్గొన్నారు.

క్రీడలతో మానసిక ఉల్లాసం

దత్తిరాజేరు/ గంట్యాడ: క్రీడలు మానసిక ఉల్లాసానికి, శారీరక ధృడత్వానికి దోహదపడతాయని ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య కుమారుడు, ధీర ఫౌండేషన్ ప్రతినిధి సాయిగురునాయుడు అన్నారు. దత్తిరాజేరు మండలంలోని 35 పంచాయతీల్లోని యువకులకు 52 క్రికెట్ కిట్లను దత్తిరాజేరులో బుధవారం పంపిణీ చేశారు. అలాగే గంట్యాడ మండలంలోని 36 పంచాయతీలకు చెందిన క్రీడాకారులకుకొత్తారుబిల్లి జంక్షన్‌లో క్రికెట్ కిట్లు అందజేశారు. దత్తిరాజేరులో ఎంపీపీ గేదెల సింహాద్రి అప్పలనాయుడు, జెడ్పీటీసీ రైతు రాజేశ్వరి, వైస్ ఎంపీపీలు బమ్మిడి అప్పలనాయుడు, మిత్తిరెడ్డి రమేష్, వైఎస్సార్‌సీపీ జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు మంత్రి అప్పలనాయుడు, ఏఎంసీ ఉపాధ్యక్షుడు మండల శ్రీను, మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు రాపాక కృష్ణమూర్తి, పార్టీ యువజన విభాగం మండల అధ్యక్షుడు దత్తి చిరంజీవి, గంట్యాడలో ఎంపీపీ పీరుబండి హైమావతి, జెడ్పీటీసీ వర్రి నరసింహమూర్తి, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు పీరుబండి జైహింద్ కుమార్, డీసీఎంఎస్ డైరెక్టర్ పి.నారాయణమూర్తి, జేసీఎస్ కన్వీనర్ రామసూర్యం, నాయకులు కిలపర్తి అప్పలనాయుడు, సత్యారావు పాల్గొన్నారు.

బిల్లులు అప్‌లోడ్ చేయాలి

మెరకముడిదాం: గృహనిర్మాణాలకు సంబంధించిన బిల్లులను ఎప్పటికప్పుడు అప్‌లోడ్ చేయాలని ఎంపీడీఓ ఎం.పావని, హౌసింగ్ ఏఈ ఎం.వి.రమణ పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ ఇంజినీరింగ్ అసిస్టెంట్లకు సూచించారు. స్థానిక ఎంపీడీ కార్యాలయంలో మండలంలోని పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ ఇంజినీరింగ్ అసిస్టెంట్లతో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గృహనిర్మాణాలు వేగవంతం చేయడంతో పాటు వ్యక్తిమరుగుదొడ్ల నిర్మాణాలు పూర్తయి సవాటికి బిల్లులు చెల్లించాలన్నారు. స్వచ్ఛ భారత్ మండల కో-ఆర్డినేటర్ సీహెచ్.శివ పాల్గొన్నారు.


సమన్వయంతో అభివృద్ధి



సమావేశంలో ఎంపీపీ సింహాద్రి అప్పలనాయుడు, తదితరులు

దత్తిరాజేరు: ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పని చేస్తేనే అభివృద్ధి సాధ్యమని ఎంపీపీ గేదెల సింహాద్రి అప్పలనాయుడు అన్నా రు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండల సర్వసభ్య సమా వేశం బుధవారం నిర్వహించారు. అధికారులు శాఖల వారీగా ప్రగతి నివేదికలను సభలో చదివారు. సభ్యులు గ్రామాల్లోని సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. సమావేశంలో సభ్యులు ప్రస్తావించిన సమస్యలను త్వరగా పరిష్కరించాలని, విధుల్లో నిర్లక్ష్యం వహించే అధికారులు, సిబ్బందిపై చర్యలు తప్పవని ఎంపీపీ హెచ్చరించారు. జెడ్పీటీ సీ రౌతు రాజేశ్వరి, వైస్ ఎంపీపీలు బమ్మిడి అప్పలనాయుడు, మిత్తిరెడ్డి రమేష్, ఎంపీడీఓ చంద్రకుమారి, ఏఓ అనురాధ, హౌసింగ్ డీఈ సత్యనారాయణ, పశు వైద్యాధికారి దినేష్, ఇరిగేషన్ ఏఈ రూప, ఉద్యానవనశాఖ జేఈ రాజశేఖర్, ఏఎంసీ ఉపాధ్యక్షుడు మండల శ్రీను, వైఎస్సార్‌సీపీ బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు మంత్రి అప్పలనాయుడు పాల్గొన్నారు.

గోమాత క్యాలెండర్ల ఆవిష్కరణ



క్యాలెండర్లను ఆవిష్కరిస్తున్న సీఐ ప్రభాకర్‌రావు, తదితరులు

గజపతినగరం: ఏపీ గోసంరక్షణ సమాఖ్య రూపొందించిన గోమాత క్యాలెండర్లను స్థానిక పోలీస్ సర్కిల్ కార్యాలయంలో సీఐ ఎస్.వి.ప్రభాకర్‌రావు బుధవారం ఆవిష్కరించారు. ఈసంద ర్భంగా ఆయన మాట్లాడుతూ గోవుల రక్షణ కోసం అంతా కలిసి పని చేయాలని అన్నారు. గోవులను హింసించే వారిపై, అక్రమ రవాణా చేసే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఏపీ గోసంరక్షణ సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు లోగీశ రామకృష్ణ మాట్లాడుతూ గోమాత విశిష్టతను ప్రజలకు వివరించడానికి నియోజకవర్గం వ్యాప్తంగా గోమాత క్యాలెండర్లను ఇంటింటికీ పంపిణీ చేస్తామన్నారు. ఆ సంస్థ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె.వి.ఆర్ . సత్యనారాయణ, చొళ్ళ రాజకుమారి, ఉప్పాడ పైడితల్లి ఎద్దు మనోహర్, ఎన్.సత్యవతి, జి.పవన్‌కుమార్ పాల్గొన్నారు.

గడప గడపకూ సంక్షేమం



మహిళకు పథకాల బుక్‌లెట్‌ను అందజేస్తున్న ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు

చీపురుపల్లి: పార్టీలతో సంబంధం లేకుండా గడప గడపకూ సంక్షేమ పథకాలు అందించిన ఘనత ముఖ్య మంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు ఇప్పిలి అనంతం, పార్టీ జిల్లా కార్యదర్శి వలిరెడ్డి శ్రీనివాసనాయుడు అన్నారు. మండలంలోని జి.ములగాం గ్రామంలో బుధవారం 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమం నిర్వహించారు. సర్పంచ్ కరిమజ్జి శ్రీనివాసరావు, నాయకులతో కలిసి ఇంటింటికీ వెళ్లి అయిదేళ్లలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అందించిన పథకాల వివరాలతో కూడిన బుక్‌లెట్‌లు అందజేశారు. మార్కెట్ కమిటీ డైరెక్టర్ గొర్లె రమణ, జేసీఎస్ మండల కన్వీనర్ సువ్వాడ అప్పలనాయుడు, నాయకులు ప్రభాత్‌కుమార్, ఎంపీడీఓ డి.శ్వేత, ఈఓపీఆర్డీ అన్నపూర్ణాదేవి తదితరులు పాల్గొన్నారు.

సచివాలయ వ్యవస్థతో ప్రజల చెంతకే పాలన

- ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు



వేపాడ: బొద్దాంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శ్రీనివాసరావు



శృంగవరపుకోట: సీతంపేటలో సచివాలయ భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాసరావు

వేపాడ: ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి నెలకొల్పిన గ్రామ సచివాలయ,వలంటీర్ వ్యవస్థతో పాలన ప్రజల చెంతకు చేరిందని ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు అన్నారు. మండలంలో ని బొద్దాం గ్రామంలో సుమారు రూ.40 లక్షలతో నిర్మించిన గ్రామ సచివాలయ భవనాన్ని బుధవారం ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ సచివాలయ వ్యవస్థ వచ్చిన తర్వాత ప్రభుత్వ సేవలు, పలు రకాల సర్టి ఫికెట్ల కోసం మండల, జిల్లా కేంద్రాలకు వెళ్లాల్సిన పని లేకుండా గ్రామాల్లోనే అన్ని సేవలు అందుతున్నాయన్నారు.సంక్షేమం,అభివృద్ధి రెండుకళ్లుగా భావించి పాలన సాగించిన సీఎం జగన్‌మోహన్‌రెడ్డిని రానున్న ఎన్నికల్లో ఆశీర్వదించాలని ప్రజలను కోరారు.సర్పంచ్ ఎర్రా రామసత్యవతి, ఉపసర్పంచ్ వెంకటరమణ, స్థానిక నాయకులు దుల్ల కుమారి, ఎర్రా సన్యాసిరావు, ఎంపీపీ సత్యవంతుడు, జెడ్పీటీసీ ఎస్.అప్పారావు, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు జగ్గుబాబు, పార్టీ మండల ప్రధాన కార్య దర్శి ద్వారపూడి గంగునాయు డు, పలుగ్రామాల సర్పంచ్‌లు ఎంపీటీసీలు పాల్గొన్నారు.

గ్రామస్వరాజ్యం సాకారం

శృంగవరపుకోట: గాంధీజి కలలుగన్న గ్రామస్వరాజ్యాన్ని సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సాకారం చేశారని ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు అన్నారు. వీరనారాయణం, సీతంపేట గ్రామాల్లో సచివాలయాల నూతన భవనాలను బుధవారం ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ సీఎం జగన్ గ్రామ సచివాలయ వ్యవస్థను తీసుకొచ్చి ప్రజలకు అవినీ తి రహిత పాలన అందేలా చేశారన్నారు. వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు మోపాడ కుమార్, ఫోక్ అకాడమీ డైరెక్టర్ వి.రాంబాబు, జెడ్పీటీసీ ఎం.వెంకటలక్ష్మి, సర్పంచ్‌లు సరోజిని, కె.వెంకటరావు,సూర్యారావు,పైడితల్లి పాల్గొన్నారు.

'గురుదేవ' సేవలు భేష్

- ఓఎన్‌జీసీ బేసిన్ మేనేజర్ కె.కరవనన్



సమావేశంలో మాట్లాడుతున్న ఓఎన్‌జీసీ బేసిన్ మేనేజర్ కరవనన్

కొత్తవలస: మండలంలోని మంగళపాలెం గ్రామం సమీపంలో గల శ్రీగురుదేవ చారిటబుల్ ట్రస్టు దివ్యాంగులకు అందిస్తున్న సేవలు అమోఘమైనవని ఓఎన్‌జీసీ బేసిన్ మేనేజర్ కె.కరవనన్ అన్నారు. సీఎస్ఆర్ ఫండ్‌లో భాగంగా ఓఎన్‌జీసీ నుంచి పలువురు దివ్యాంగులకు కృత్రిమ కాళ్లు, చేతులు, వీల్ చైర్స్ తదితర సామగ్రిని బుధవారం అందజేశారు. ముందుగా మేనేజర్ కె.కరవనన్, ఓఎన్‌జీసీ హెచ్ఆర్ మేనేజర్ మీటాప్రసాద్‌లు గురుదేవ ట్రస్టును సందర్శించారు ట్రస్టు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సూపర్ స్పెషాల్టీ ఆస్పత్రి, కృత్రిమ అవయవాలు తయారు చేసే విధానం తదితర అంశాలను క్షేత్రస్థాయిలో చూపించి వివరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో కరవనన్ మాట్లాడుతూ గురుదేవ చారిటబుల్ ట్రస్టు చైర్మన్ రాపర్తి జగదీష్‌కుమార్ తన జీవితాన్ని పూర్తిగా దివ్యాంగుల సేవలకే అంకితం చేయడం ఆదర్శప్రాయమన్నారు. ట్రస్టు తరఫున దివ్యాంగులకు సేవలను, సహాయం అందించేందుకు పూర్తి సహకారం అందజేస్తామని హెచ్‌ఆర్ మేనేజర్ మీటా ప్రసాద్ తెలిపారు. కార్యక్రమంలో పలువురు ట్రస్టు సభ్యులు పాల్గొన్నారు.

'మేము సిద్ధం.. మా బూత్ సిద్ధం'



రామలింగాపురంలో 'మేము సిద్ధం..మా బూత్ సిద్ధం' పోస్టర్లను ఆవిష్కరిస్తున్న నాయకులు



వేపాడ: ఆతవలో 'మేము సిద్ధం..మా బూత్ సిద్ధం ' కార్యక్రమంలో కార్యకర్తలు,నాయకులు

చీపురుపల్లి: ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అయిదేళ్ల పరిపాలనలో అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రతీ ఇంటికి తీసుకెళ్లి మళ్లీ అధి కారంలోకి వచ్చే విధంగా ప్రతీ కార్యకర్త కృషి చేయాలని వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు ఇప్పిలి అనంతం, పార్టీ జిల్లా కార్యదర్శి వలిరెడ్డి శ్రీనివాసనాయుడు సూచించారు. మండలంలోని రావివలస, రామలింగాపురం పంచాయతీల్లో బుధవారం 'మేము సిద్ధం ..మాబూత్ సిద్ధం'అనే కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ బూత్ కమిటీలు, గృహ సారథులు, సోషల్ మీడియా బృందాలు, సచివా ల య కన్వీనర్లు ప్రతీ ఇంటికి వెళ్లి ప్రభుత్వం అందించిన పథకాలను వివరించాలని చెప్పారు. జేసీఎస్ మండల ఇన్‌చార్జి సువ్వాడ అప్పలనాయుడు, జిల్లా విజిలెన్స్ కమిటీ సభ్యుడు బెల్లాన త్రినాథరావు, పీఏసీఎస్ అధ్యక్షుడు పనస అప్పారావు, కొమ్ము చిరంజీవి, ఇప్పిలి రాము, కంది పాపినాయుడు, కంది అప్పారావు పాల్గొన్నారు.

చేసిన మేలును వివరిద్దాం..

వేపాడ: ఆతవ గ్రామంలో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు ముమ్మలూరి జగ్గుబాబు ఆధ్వర్యంలో 'మేము సిద్ధం..మా బూత్ సిద్ధం' కార్యక్రమంలో భాగంగా బుధవారం బూత్ కమిటీ సభ్యులు, గృహ సారథుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పథకాల ద్వారా ప్రతీ ఇంటికి చేసిన మేలును, గ్రామాల్లో చేసి న అభివృద్ధిని ప్రజలకు వివరించాలని సూచించారు. మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు నిరుజోగి వెంకటరావు, పార్టీ మండల ప్రధానకార్యదర్శి గంగునాయుడు, ఎంపీటీసీ టి.వి.రమణ పాల్గొన్నారు.

పాఠశాలలో విగ్రహాల ఆవిష్కరణ



సరస్వతీదేవి విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎంపీపీ జ్ఞానదీపిక, తదితరులు

గజపతినగరం: స్థానిక పురిటిపెంట బాలికోన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన సరస్వతీ దేవి, మహాత్మా గాంధీ, బుద్ధుడి విగ్రహాలను ఎంపీపీ బెల్లాన జ్ఞానదీపిక బుధవారం ప్రారంభించారు. అనంతరం 10వ తరగతి విద్యార్థినులకు పబ్లిక్‌పరీక్షల హాల్ టిక్కెట్లను అంద జేశారు. పాఠశాల ముఖద్వారం వద్ద నేమ్ బోర్డు ఏర్పాటుకు రూ.10 వేలు అందజేసిన గజపతినగరం సాయి సిద్ధార్థ విద్యాసంస్థల కరస్పాండెంట్ ఎస్.చంద్రశేఖర్‌ను ఎంపీపీ, ఉపాధ్యా యులు సన్మానించారు.హెచ్ఎం చిప్పాడ రమేష్‌కుమార్, డ్రాయింగ్ టీచర్ డి.రమణ, పీఈటీ శ్రీనివాసరావు, పాఠశాల పేరెంట్స్ కమిటీ చైర్‌పర్సన్ సోమావతి, వైఎస్సార్ సీపీ నాయకులు బెల్లాన త్రినాథరావు, మండల సురేష్, రేగ సురేష్, బోని శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ల రిజిస్ట్రేషన్ పత్రాల అందజేత

బొండపల్లి: మండలంలోని అయ్యన్న అగ్రహారం గ్రామంలో ఇదివరకు జగనన్న లేఅవుట్‌లో ఇళ్ల స్థలాలు పొందిన లబ్ధిదారులకు ఇళ్ల రిజిస్ట్రేషన్ పత్రాలను ఎంపీపీ చల్లా చలంనాయుడు బుధవారం అందజేశారు. పేదల సొంతింటి కలను సీఎం జగన్‌మోహన్‌రెడ్డి సాకారం చేశారని ఎంపీపీ అన్నారు. జెడ్పీటీసీ రాపాక సూర్యప్రకాశరావు, ఎంపీడీఓ ఎస్.హరిహరరావు, సర్పంచ్ కనవయ్య, ఎంపీటీసీ అప్పలనాయుడు పాల్గొన్నారు.

పాఠశాల సందర్శన

కొత్తవలస: వియ్యంపేట ఉన్నత పాఠశాలను డీఈఓ ఎం.ప్రేమ్‌కుమార్ బుధవారం సందర్శించారు. రికార్డులను, 8వ తరగతి విద్యార్థులకు అందజేసిన ట్యాబ్‌లను పరిశీలించారు. పదోతరగతి విద్యార్థులకు పలుసూచనలు చేశారు. ఈనెల 18వ తేదీ నుంచి జరగనున్న 10వ తరగతి పబ్లిక్ పరీక్షలకు జిల్లాలో 27,277 మంది విద్యార్థులు హాజరు కానున్నారని, 129 కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. ఎంఈఓ శ్రీనివాసరావు,ఆయన వెంట ఉన్నారు.